జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 26 జూన్ 2025
పేజీలు : 10



# నియోజకవర్గంలో కానరాని ప్రజా మరుగుదొడ్లు

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కనిపించని సులభ్ కాంప్లెక్స్

మండల కేంద్రాలల్లో సులభ్ కాంప్లెక్స్ లేక గ్రామాల నుంచి పని నిమిత్తం వచ్చే ప్రజలకు ఇబ్బందులు

అత్యవసర పరిస్థితుల్లో అవస్థలు

పట్టించుకోని అధికారులు



## నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో
# అరుదైన శస్త్ర చికిత్స




60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి 6 కిలోల కణితి తొలగింపు

శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ల బృందాన్ని అభినందించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి

## సమయపాలన పాటించని..
# పంచాయతీ కార్యదర్శులు

హాజరు నమోదు ప్రక్రియ ప్రక్కదోవ పట్టిస్తున్న కార్యదర్శులు

సంతకాల కోసం వేచి చూస్తున్న ప్రజలు



ప్రజలకు సేవలు అందించాల్సిన పంచాయితీ కార్యదర్శి సకాలంలో విధులు నిర్వహించకపోవడం తో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు విధులకు వస్తారో తెలియని పరిస్థితి గ్రామంలో నెలకొంది.ఇష్టం వచ్చిన సమయానికి గ్రామ పంచాయతీ రావడం, ఇష్టం వచ్చిన సమయానికి ఇంటికి వెళ్లడం. కనీసం 2 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిబంధనలు సైతం పాటించకుండా ప్రతి నెల నెల వేళల్లో జీతాలు పొందుతూ,ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు

# డ్రగ్ రహిత సూర్యాపేటగా మారుద్దాం




జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దు

సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహా

## అన్ని అంశాలలో సాధికారిత సాధించిన రోజే....
# ఆడపిల్లకు సమాజంలో గుర్తింపు

సామాజిక రుగ్మతలను ధైర్యంగా ఎదుర్కోవాలి

మొబైల్ ఫోన్లకు దూరంగా చదువుకు దగ్గరగా ఉండాలి

వ్యక్తిగత పరిశుభ్రత, రోగాల పట్ల అప్రమత్తత అలవర్చుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలి



**నేరేడుచర్ల జూన్ 25 ( ప్రజా జ్యోతి)** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు.మున్సిపాలిటీలోని పలు వార్డులలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 24వ రోజు మంగళవారం స్థానిక 5వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...ప్రజలందరూ తమ నివాసాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ వాహనాలు వచ్చినప్పుడు అందించాలని చెప్పారు. అనంతరం వార్డులో మురుగు కాలువలను శుభ్రం చేయడం, తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానం, ఎరువు తయారీ విధానం, డెంగ్యూ మలేరియా పై అవగాహన ర్యాలీ తీసినారు. మురుగు కాలువలు పూడికలు తీసి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రే చేయించారు. వాటర్ ట్యాంకులు ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం లో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, మెప్మా సిబ్బంది, సమభావన సంఘ సభ్యులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ బి ఎస్ ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా నాగు నాయక్




**మిర్యాలగూడ,జూన్ 25,(ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం( ఏఐబిఎస్ఎస్) మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామానికి చెందిన కొర్ర నాగు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర అధ్యక్షుడు సపావత్ రాములు నాయక్, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్ లు అందజే శారు.ఈ సందర్భంగా నాగు నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడనియోజకవర్గంలో 40వేల గిరిజన జనాభా వున్నదని, గిరిజనులు ఎదుర్కొంటున్నసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. హక్కుల సాధన కోసం గిరిజనులు ఐక్యంగా ఉండాలనికోరారు. గిరిజనులపై జరుగుతున్న దాడుల ను సమర్థవంతంగా తిప్పి కొట్టాల్సిన అవసరం వుంద న్నారు.ఈనెల 27న నాగు నాయక్ అధ్యక్షతన జరిగే శాసన మండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ సన్మాన సభను విజయవంతం చేయాలని బంజారా సంఘం నాయకులు ధనావత్ సిద్దు నాయక్, దీరావత్ రవితేజ నాయక్ లు కోరారు. మిర్యాలగూడనియోజకవర్గ అధ్యక్షుడిగా నాగు నాయక్ ఎన్నిక పట్ల పలు గిరిజన సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నాగు నాయక్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. బంజారా ఉద్యో గుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,గోపి నాయక్, మక్ల నాయక్, నెహ్రూ నాయక్, సైదానాయక్, జామ్లు నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

# మాదకద్రవ్యాలతో యువత జీవితం నాశనం



**హాలియా,జూన్25(ప్రజా జ్యోతి) :** పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వాడకం సైబర్ మోసాలు పై హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ బుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా 7వ 9వ తరగతి విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకంపై చిత్రలేఖనం పోటీని నిర్వహించారు.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు కలలను విద్యాభ్యాసం ద్వారా సాకారం చేసుకోవాలని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేరుస్తూ పేరు తెచ్చుకోవాలని మత్తు పదార్థాలకు సైబర్ నేరాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును గ్రహపాటుగా నాశనం చేసుకోవద్దని సూచించారు.చదువు పైన దృష్టి పెడుతూ అలవాట్లు ఉన్న మార్చుకొని సుఖమైన జీవితం గడపాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తడకమల్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ గోపీనాయర్, పిఈ టి ఎడవల్లి రాంబాబు, కానిస్టేబుల్ హాఫీజ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయల రైతులను ఆదుకోండి.

వై వి.




**నడిగూడెం, జూన్ 25, ప్రజా జ్యోతి :**వ్యవసాయ, ఉద్యానవన శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేసి, పండ్ల తోటలు, కూరగాయలు వేసే రైతులకు, సబ్సిడీలు అందించి ప్రోత్సహించాలని పండ్లతోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో దున్న రవి సాగు చేస్తున్న పందిరి కూరగాయల సాగును రైతుతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇస్తున్న సబ్సిడీలు తగ్గిస్తూ ,దేశానికి ఎన్నెముకైనా రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైనయని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ ,రైతు భరోసా, అనేక వాగ్దానాలు ఇచ్చి, రుణమాఫీ చేయకుండా షరతులు విధించి, రైతు భరోసా పాతవి, ఇవ్వకుండా చేతులు దులుపుకుందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉద్యానవన శాఖలలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, నిలిపివేసిన పలసాగర్ పథకాన్ని వర్తింపజేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## కోదాడ మండల విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్ ఎంపీపీ ఎస్ బీసీ కాలనీ కాపుగల్లు



**జూన్ 25 ప్రజా జ్యోతి కోదాడ రూరల్** పాఠశాలను సందర్శించడం జరిగినది విద్యార్థుల హాజరు మరియు ఉపాధ్యాయుల హాజరు విద్యార్థులు రాస్తున్నటువంటి బేస్ లైన్ టెస్ట్ పరిరక్షించడం జరిగినది అనంతరం ఉపాధ్యాయులు వారి సొంత ఖర్చులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు డైరీలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు మరియు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమము కొరకు ప్రతిరోజు మధ్యాహ్నం విద్యార్థులకు తప్పకుండా భాషా మరియు గణితము కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## నేటి నుంచి పిల్లలమర్రిలో వారాహి నవరాత్రోత్సవాలు



**సూర్యాపేట రూరల్, జూన్ 25(ప్రజాజ్యోతి): నేటి(గురువారం)** నుంచి పిల్లలమర్రి మహాదేవ నామేశ్వర స్వామి దేవాలయంలో వారాహి అమ్మవారి నవరాత్రోత్సవ తృతీయ వార్షికోత్సవాలు ప్రారంభం కానున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ గవ్వ వెంకటకృష్ణారెడ్డి, శివాలయాల వంశపారంపర్య అర్చకులు మునగలేటి సంతోష్ శర్మలు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి పూజ ప్రారంభమవుతుందన్నారు. వారాహి దీక్షను స్వీకరించే భక్తులు దీక్ష వస్త్రాలు,పూజా సామాగ్రితో సకాలంలో దేవాలయంలో ఉండాలన్నారు. పూర్తి వివరాలకు నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# సిపిఐ మండల మహాసభ కు భారీగా తరలివచ్చిన కమ్యూనిస్టులు






**ఆత్మకూర్ ఎం జూన్ 25 (ప్రజా జ్యోతి)** సిపిఐ పార్టీ మండల 13వ మహాసభ మండల కేంద్రంలో బుధవారం నిర్వహించగా భారీగా కమ్యూనిస్టులు తరలివచ్చారు.యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పేదల సమస్యల కోసం పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని బునాది కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి,రైతులకు సాగునీరు అందించాలని, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులను అందజేయాలని, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. మండల కేంద్రంలో 30 పడకల హాస్పిటల్లో ఏర్పాటు చేసి 24 వైద్య ప్రభుత్వం కోరారు. రాయిపల్లి, మోరిపిరా ల, కొరటికల్ , రహీంఖాన్ పేట కూరెళ్ళ బిక్కేరువాగులపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి ముందు ఈ మధ్యకాలంలో చనిపోయిన కమ్యూనిస్టు నాయకులకు సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆశీకంటి లక్ష్మీ నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహాయ కార్యదర్శి బత్తిని నరేష్ చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు జల్లి రాములు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి,మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం రాజమణి, సిపిఐ మండల గౌరవ అధ్యక్షులు సుల్తాన్ పురుషోత్తం, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో కానరాని ప్రజా మరుగుదొడ్లు

**-నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కనిపించని సులభ్ కాంప్లెక్స్**
**-మండల కేంద్రాలల్లో సులభ్ కాంప్లెక్స్ లేక గ్రామాల నుంచి పని నిమిత్తం వచ్చే ప్రజలకు ఇబ్బందులు**
**- అత్యవసర పరిస్థితుల్లో అవస్థలు**
**-పట్టించుకోని అధికారులు**




**నిడమనూరు, జూన్ 25(ప్రజాజ్యోతి):** నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిడమానూరు, అనుముల, పెద్దవూర, తిరుమలగిరి( సాగర్), గుర్రంపోడు, త్రిపురారం మండల కేంద్రాలతో పాటు హాలియ (మున్సిపాలిటీ), నందికొండ(మున్సిపాలిటీ) కేంద్రాలల్లో ప్రజావసరాలు అందులో అత్యవసరాలు తీర్చే మౌలిక సదుపాయాలైన ప్రజా మరుగుదొడ్లు లేవు. ఇతర గ్రామాల నుంచి ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి, వివిధ పని నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు. ఇక్కడ ప్రజా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారు. మహిళల బాధలు వర్ణణాతీతం...పురుషులు ఖాళీస్థలాలు, చెట్లపొదల మాటున ఒంటికి వెళ్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మహిళలు అత్యవసర పరిస్థితిలో అవస్థలు తప్పడం లేదు. సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని స్థానికులు అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్నా పట్టించుకోవడం లేదు.-అవసరాలు గుర్తించక..మండల కేంద్రంలో రెవెన్యూ, మండల పరిషత్, సొసైటీ, ఎంఈవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, పోస్టాఫీస్, ఎస్ బి ఐ బ్యాంకులు తదితర ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వాణిజ్యపరమైన అవసరాల కోసం గ్రామాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో మండలకేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. వివిధ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు తప్పించి బయటవారికి ఎక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. గ్రామాల నుంచి ఎంఈవో, బ్యాంకులకు వచ్చే డ్వాక్రా గ్రూప్ మహిళలు గంటల తరబడి పని కోసం వేచిచూడాల్సిన పరిస్థితి ఆ సమయంలో అత్యవసరాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. మండల కేంద్రానికి వచ్చే ప్రజల కనీస అవ సరాలను అధికారులు గుర్తించకపోవడంతో వారికి అవస్థలు తప్పడం లేదు.-మహిళలకు తప్పని ఇబ్బందులు వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే మహిళలకు ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో తమ పని పూర్తయ్యే వరకు ఓపికతో ఉండాల్సిన పరిస్థితి దీంతో మహిళలకు ఆరోగ్య సమస్యలు సైతం తలెత్తే అవకాశం ఉంది. పురుషులు ఖాళీ స్థలాల్లో చెట్ల మాటున మూత్ర విసర్జనతో పలుచోట్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి దుర్గంధం వెద జల్లుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో స్థలాన్ని గుర్తించి సులభ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు -సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి:మండలి నాగేందర్ ,రాజన్న గూడెం, నిడమనూరు మండల కేంద్రానికి వివిధ పని నిమిత్తం వచ్చే ప్రజల సౌకర్యం కోసం సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలి. ప్రతిరోజు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మిస్తే వారి ఇబ్బందులు తొలుగుతాయి. -పట్టించుకోలేదు: మేరెడ్డి వెంకటరమణ, ముప్పారం, నిడమనూరు ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని అధికారులకు ఇదివరకే వినతిపత్రాలు అందించినా పట్టించుకోలేదు. ప్రభుత్వం ప్రత్యేక నిధులు అందజేస్తున్నా అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణం చేపట్టడం లేదు. ఒంటికి, రెంటికి మహిళలు, పురుషులు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణంపై త్వరగా దృష్టిసారించాలి.

## యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా



**కోదాడ రూరల్ జూన్ 25 ప్రజా జ్యోతి** కోదాడ రూరల్ పోలీస్ సిబ్బంది అధ్వర్యంలో దొరకుంట గ్రామ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎస్సై పిలుపునిచ్చారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డ వారి సమాచారం ఉంటే 1908 టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయాలని ఎస్సై కోరారు.

## అనంతగిరి అయ్యప్ప ఆలయంలో వైభవంగా మహా మృత్యుంజయ హోమం



**ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు**

**అనంతగిరి, జూన్ 25( ప్రజా జ్యోతి):** తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిన బుధవారం రోజున అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మహా మృత్యుంజయ హోమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో సమస్త ప్రజల అప మృత్యు భయ దోశాలు తొలగి, ఆరోగ్యముగా జీవించాలని హోమం నిర్వహించడం జరిగింది.కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు పందిరి వీరయ్య, కొండపల్లి కిషన్ రావు, ట్రస్ట్ సభ్యులు యరసాని కుమార్, కక్కిరేణి ప్రభాకర్, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కత్రం సుధాకర్ రెడ్డి, గరిడేపల్లి ఉపేందర్, దాతలు నరసింహారావు, రమేష్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు..

## సమ్మె నోటీస్ అందిస్తున్న కార్మిక నాయకులు.





**నడిగూడెం ,జూన్ 25 ,ప్రజా జ్యోతి:** ఈ నెల 9 నుండి నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ ఇమామ్,ఎంపీఓ విజయలక్ష్మి లకు కార్మిక నాయకులతో కలిసి తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కారదర్శి బెల్లంకొండ సత్యనారాయణ సమ్మె నోటీసన్ అందించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్ల వెంకన్న, గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షుడు చిమట నాగరాజు, ఉపేంద్రమ్మ,అనిల్, నాగేశ్వరరావు, వెంకన్న, పాల్గొన్నారు.

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి 6 కిలోల కణితి తొలగింపు**

**శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ల బృందాన్ని అభినందించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి**



నల్గొండ జూన్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి): ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. నల్గొండ జిల్లా పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చింది. ఆస్పత్రిలోని వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె కడుపులో కణతి ఉన్నట్లు గుర్తించారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆ మహిళకు ఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న 30x30 సెంటిమీటర్లు కలిగిన కణతిని తొలగించారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత, డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేత లు సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణతిని తొలగించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యంత అధునాతన వైద్య పరికరాలు, వైద్య సదుపాయాలు, డాక్టర్లు ఉన్నందున ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించగలుగుతున్నామని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన డాక్టర్ల బృందాన్ని ఆమె అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలి

**అవినీతికి పాల్పడుతూ ప్రజలను పిడిస్తున్న కార్యదర్శులు**

**పెండింగ్లో ఉన్న సర్పంచుల బిల్లును విడుదల చేయాలి**

**బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ**



**చౌటుప్పల్, జూన్ 25 ( ప్రజా జ్యోతి )** స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ అన్నారు. బుధవారం చౌటుప్పల్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ.. సర్పంచ్ ల పదవీకాలం ముగియడంతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వీధిలైట్లు మంచినీటికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాలలో ఆస్తుల ధ్రువీకరణ విషయంలో నిర్మాణాల విషయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సర్పంచుల బిల్లును తక్షణమే విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగనన ఆధారంగా రిజర్వేషన్లను అమలు చేస్తూ ఎన్నికల నిర్వహించాలన్నారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శుల వీధి నిర్వహణతో పరిపాలన సజావుగా సాగటం లేదని అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి చిన్న పనికి అడిగిన దానికి అంగీకరించకపోవడంతో అనేక కొర్రీలు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేసి ఎన్నికల నిర్వహించాలని అయన డిమాండ్ చేశారు.

# సిడిపిఓ కి సమ్మె నోటీస్ అందజేసిన అంగన్వాడి యూనియన్ నాయకులు

మిర్యాలగూడ, జూన్ 25,(ప్రజాజ్యోతి):- దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు తమ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటున్నదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, స్వరాజ్యం ల ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలన్నారు.కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలన్నారు. 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలనికోరారు. ఐసిడిఎస్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని తదితర డిమాండ్ల సాధన కోసమే సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు రషీదా, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ,డివిజన్కార్యదర్శి తూడి అరుణ, రాధా భాయి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించాలి

**రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలి**

**అదనపు ఎస్పీ రమేష్**



**నల్గొండ జూన్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ పిలుపునిచ్చారు. 2025-26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు, మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# సిపిఐ పార్టీ మహాసభకు పదివేల విరాళం

**గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవితా విద్యాసాగర్**



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 25, (ప్రజాజ్యోతి) :** సిపిఐ పార్టీ 15 మండల మహాసభకు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు శివరాత్రి కవిత విద్యాసాగర్ పదివేల రూపాయల విరాళం అందజేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం సిపిఐ పార్టీ నాయకులకు మహాసభల నిర్వహణ ఖర్చుల నిమిత్తం శివరాత్రి కవితా విద్యాసాగర్ ఆర్థిక సహాయం చేశారు. ఈనెల 27న మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభ భారీ ఎత్తున నిర్వహించనున్నారు. సిపిఐ పార్టీ 100 ఏళ్ల ప్రయాణం, చేసిన పోరాటాలను ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం, సిపిఐ గ్రామ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు వీర మల్ల యాదయ్య, రాసాల వెంకటేష్ బొడ్డుపల్లి గాలయ్య, జెక్కుడి యాదిరెడ్డి, శ్రీరామ్, వీరమల్ల యాదయ్య, మన్నె శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని అంశాలలో సాధికారిత సాధించిన రోజే....

# ఆడపిల్లకు సమాజంలో గుర్తింపు





**సామాజిక రుగ్మతలను ధైర్యంగా ఎదుర్కోవాలి**

**మొబైల్ ఫోన్లకు దూరంగా చదువుకు దగ్గరగా ఉండాలి**

**వ్యక్తిగత పరిశుభ్రత, రోగాల పట్ల అప్రమత్తత అలవర్చుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మిర్యాలగూడ, జూన్ 25,(ప్రజాజ్యోతి):** అన్నివిషయాలలో బాలికలు సాధికారిత సాధించిన రోజే సమాజంలో గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిర్యాలగూడ మండలం దుబ్బతండాలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో డి డబ్ల్యు ఓ కృష్ణవేణి, సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికా సాధికారిత అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని సామాజిక రుగ్మతలైన బాల్య వివాహాల పై బాలికలు అవగాహనపెంచుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండే వరకు అమ్మాయిలు, 21 సంవత్సరాలు నిండే వరకు అబ్బాయిలు వివాహం చేసుకుంటే వివిధ రకాల శారీరక, మానసిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ సమస్యల గురించి అవగాహన కల్పించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ ల పై వివరించారు. మొబైల్ ఫోన్లకు పిల్లలు దూరంగా ఉండాలని, జీవితంలో ఉన్నత శిఖరాలు చేరేందుకు లక్ష్యాలుగా శ్రద్ధగా చదువుకొని ఉద్యోగాలు సంపాదించి అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఐసిపిఎస్ వెంకన్న మాట్లాడుతూ బాల్య వివాహాలకు బాలికలు దూరంగా ఉండాలని, వాటిని బారిన పడకుండా రక్షణ పొందేందుకు హెల్ప్ లైన్ నెంబర్ (1098)ను ఆశ్రయించాలని తెలిపారు. లైంగిక నేరాల నుండి రక్షణ పొందేందుకు పోస్కో చట్టం గురించి , మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్ధాలు, నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి చరిత, ఎంఈఓ బాలు, సరస్వతి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రవికుమార్, ఆలగడప పిహెచ్సి డాక్టర్ మోయిద్, గురుకుల ప్రిన్సిపాల్ ఉమాదేవి, డిసిపిఓ గణేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వాణి, నజీమా బేగం, పద్మ లీల కుమారి,నాగమణి,ఆశ్రిత ఎన్జీవో కవిత, చిన్న రాయుడు, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత అంగన్వాడీ టీచర్స్ సక్కు,భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

**తలసేమియా బాధితులకు అండగా ఎస్ బి ఐ ఉద్యోగులు**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 25(ప్రజాజ్యోతి):** తలసేమియా బాధితుల కోసం ఎస్బీఐ ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని ఎస్బీఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ బి.అనిల్ కుమార్ అన్నారు.జులై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల ఎస్బీఐ టౌన్ బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అన్నారు.గత ఏడు దశాబ్దాలుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ చేరువైందని అన్నారు.అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించుకొని ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తూ బ్యాంకింగ్ రంగంలో ముందుందని అన్నారు.రైతులకు, విద్యార్ధులకు,మహిళ సంఘాలకు,వ్యాపార రంగాల వారికి వివిధ రకాల రుణాలను అందించి వారి అభివృద్ధికి తోడ్పడుతూ ముందుకు సాగుతున్నామన్నారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా ఎస్బీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెగా రక్తదాన శిబిరం ద్వారా ఎస్బీఐ ఉద్యోగులు తలసేమియా బాధితులకు అండగా నిలబడటం అభినందనీయమని అన్నారు.105 మంది ఉద్యోగులు రక్తదానం చేసినట్లు చెప్పారు. ఎస్బీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ ఉద్యోగుల రీజనల్ సెక్రెటరీ అయితగోని మహేష్, ఎస్బీఐ ఆఫీసర్స్ రీజనల్ సెక్రెటరీ విజయభాస్కర్, సేవా ఏజీఎస్ సురేందర్, టౌన్ బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.ఫణి కుమార్, హెచ్ఆర్ మేనేజర్ విఠల్ బాబు, కిషోర్, క్రాంతి, అనిల్, మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నివారణ సమాజం ఏర్పాటులో విద్యార్థులు భాగస్వామి కావాలి...

యస్.ఐ. అజయ్ కుమార్...



**నడిగూడెం, జూన్ 25, ప్రజా జ్యోతి:** డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడంలో విద్యార్థులు ప్రధాన భూమిక పోషించాలని ఎస్ఐ. జి అజయ్ కుమార్ కోరారు. బుధవారం మండలంలోని కరివిరాల ఆదర్శ పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాలలో భాగంగా కరివిరాల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ నివారణ పై పెయింటింగ్, డ్రాయింగ్ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

: జిట్టా నగేష్



**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)బీ** కార్మికులు క్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జట్ట నగేష్ అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బుధవారం నాడు జరిగిన మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్( సిఐటియు) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ వర్కర్ల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు . మున్సిపల్ కార్మికుల వేతనాలు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పెంచి, కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ( సిఐటియు)యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోగా, అధ్యక్షులుగా ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రుద్రవరం నరసింహ, ఉపాధ్యక్షులుగా పులిగిల్ల పద్మ జడల నరసింహ, సహాయ కార్యదర్శిగా జిట్ట నరేష్, ఏర్పుల సైదులు కోశాధికారిగా రుద్రవరం మల్లేష్ ,సాంస్కృతిక కార్యదర్శిగా పాల దుర్గమ్మ, కార్యవర్గ సభ్యులుగా రాచమల్ల వెంకన్న ,పాల లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్, జనపాల జ్యోతి, పోకల ముత్తయ్య, బొడ్డు పాండు, గుండె దుర్గేష్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాకి అండాలు, శోభ,వరమ్మ,యమున, రామక్రిష్ణ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు

: చిరుమర్తి లింగయ్య

అధికారులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ లాగా పని చేస్తున్నారు

బిఆర్ఎస్ నాయకుని భవనం కూల్చివేత హేయమైన చర్య



**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)బీ** ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక రాజకీయ కుట్రలు చేస్తున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.చిట్యాల పట్టణంలో మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిన్న కాపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ పై రాజకీయ కుట్రతో దౌర్జన్యంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా భవనం నేలమట్టం చేయడం హేయమైన చర్య అని అనేకమార్లు ఆర్జీలు పెట్టిన అధికారులు స్పందించకుండా స్థానిక శాసనసభ్యులు ప్రోద్బలంతోనే అధికారులు భవనాలు నేలమట్టం చేయడం జరిగిందని రాజకీయ కోణంతో కుట్రలకు పాల్పడుతున్నారని అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో అధికారులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ లాగా వ్యవహరిస్తున్నారని వాపోయారు.బాధితునికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.నష్టపరిహారం చెల్లించని యెడల కోర్టుకు వెళ్తామని అన్నారు. సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు కేసులు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ నాయకులు నాటకాలు ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ లింగస్వామి, జనగాం నరసింహ, కొలను సతీష్ గౌడ్,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, జిట్టా బొందయ్య,బొబ్బలి శివ శంకర్ రెడ్డి,కోనేటి యాకరి నరేందర్,జిట్టా శేఖర్,ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

వసతిగృహాలలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల చదువుతోపాటు, వారి భద్రతను చూడాల్సిన అవసరం ఉంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూన్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వసతిగృహాలలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల చదువుతోపాటు, వారి భద్రతను చూడాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, త్రిపురారం లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహం అంతా కలియతిరిగిన తర్వాత వసతి గృహంలోని కొన్ని గదులు పెచ్చులూడిపోయి పడిపోయేందుకు సిద్ధంగా ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఆ భవనాన్ని ఖాళీ చేసి సురక్షిత భవనంలోకి మారాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో సౌకర్యాలను, విద్యార్థుల భోజనం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పోరాటాల పటిమకు ప్రతీక ఉప్పేల వీరారెడ్డి

గన్నా చంద్రశేఖర్




**చింతలపాలెం, జూన్ 25 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మల్లారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఉప్పేల వీరారెడ్డి 7 వ వర్ధంతి వేడుకలు చింతలపాలెం మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలో (సీపీఐ కార్యాలయం) మంగళవారం సీపీఐ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పేల వీరారెడ్డి విగ్రహానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని. పేదలకు భూములు, దళితులకు ఇంటి స్థలాలు కల్పించడంలో ఆయన పోరాట పటిమ అద్భుతమైనదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పేర్కొన్నారు. యువత ఉప్పేల వీరారెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై ప్రశ్నించే గళాలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సృజన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెల్లాల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణరెడ్డి, మండల సీపీఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూన్ 25(ప్రజాజ్యోతి ప్రతినిధి):** విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు చెప్పారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ముకుందాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో వివిధ అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని, అందుకోసం విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి చేయాలని అన్నారు. పాఠశాల పరిశుభ్రతను, ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కాగా ఈ పాఠశాలను బీడీఎల్ సామాజిక బాధ్యత కింద నిర్మించిన విషయం తెలిసిందే . జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణంతో పాటు, గదులు, పరిసరాలు, సౌకర్యాలను పరిశీలించారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అదనపు గదులు కావాలని ఇది వరకే కోరిన విషయం తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.

## ముకుందాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్...



**నిడమనూరు, జూన్ 25(ప్రజాజ్యోతి): నిడమనూరు** మండలంలోని ముకుందాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. పాఠశాలలో 2019 లో బీడీఎల్ సౌజన్యంతో మూడు అదనపు తరగతి గది నిర్మాణాలను స్థానిక కాంట్రాక్టర్ నిర్మించారు. బీడీఎల్ తన సి ఎస్ ఆర్ నిధులతో రూ. 40 లక్షలు మాత్రమే అందించారు. పాఠశాల అదనపు తరగతి గదులకు రూ.45 లక్షలు అయ్యాయని, మరో రూ.5 లక్షలు చెల్లించాలంటూ విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ కు కాంట్రాక్టర్ విన్నవించుకున్నారు. దీంతో కలెక్టర్ ముకుందాపురం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని అదనపు తరగతి గదులను పరిశీలించారు. 8వ తరగతిలోని పాఠశాల విద్యార్థులకు పాఠాలు చెప్పి , ప్రశ్నలు అడిగారు.. మరింత మంచిగా చదువుకోవాలంటే విద్యార్థులను ప్రోత్సహించి చాక్లెట్లు పంచి వెళ్లిపోయారు.నిడమనూరులోని భవిత కేంద్రాన్ని పరిశీలించాల్సి ఉండగా సమయభాను లేక మిర్యాలగూడలో అత్యవసర సమావేశం ఉండడంతో కలెక్టర్ వెళ్లిపోయారు. కలెక్టర్ వెంట అదరపు కలెక్టర్ అమిత్ నారాయణ, డీఈవో బిక్షపతి, తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంఈఓ రావూరి వెంకన్న, ఆర్ఐ సందీప్, పాఠశాల హెచ్ఎం నాగజ్యోతి ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**మునగల జూన్ 25 (ప్రజా జ్యోతి):-** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను రద్దు చేయడం సరి అయినది కాదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు అన్నారు. బుధవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ రామకృష్ణారెడ్డికి జులై 9న జరుగు సార్వత్రిక సమ్మె నోటీసును ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ లు గానూక అమల్లు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందని. భవిష్యత్తులో కార్మికులు సమ్మె హక్కుకు సైతం పరిమితిలు ఏర్పడతాయన్నారు ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయ బడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్



కోడ్ లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అనంతు మైసయ్య గౌడ్, బి వీరబాబు, బి సైదులు , నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత సూర్యాపేట గా మారుద్దాం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దు

సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 25(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా,వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్లోని సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగిన కలెక్టర్ ఎస్పీ.జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్ రహిత సూర్యాపేట లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు యువత విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా నేను యాంటీ డ్రగ్ సోల్జర్ అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్,ఎస్పీ




మరియు ఇతర అధికారులు సిబ్బంది ఫోటోలు దిగారు.ప్రతి అధికారి సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటో దిగి మాధ్యమాలలో యువతకు అవగాహన కలిగేలా పెట్టాలని విస్తృత ప్రచారం లో అందరూ పాల్గొనాలని కలెక్టర్,ఎస్పీ కోరారు.రేపు 26-6-2025 ఉదయం జరగబోయే ర్యాలీలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# సంఘబంధం ఎంపికలో రాజ'కీయా'లు వద్దు

ప్రత్యక్ష ఎన్నికల నిర్వహించడం లో ఏపీఎం జాప్యం

సిబ్బందిని నిర్భందించి కార్యాలయంకు తాళం వేసి సభ్యులు నిరసన

ఏపిఎమ్ నీ వెంటనే సస్పెండ్ చెయ్యాలి

డ్వాక్రా మహిళలు గ్రూపు సభ్యులు

**పెన్ పహాడ్ మండలం, జూన్ 25(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని ధర్మాపురం గ్రామములో మహిళలు సాధికారిత సాధించే దిశగా ప్రభుత్వం అందిస్తున్న పలు డ్వాక్రా పథకాలు ప్రజలకు అందకుండా ధర్మాపురం గ్రామములో మూడు నెలల నుండి డ్వాక్రా గ్రూపుల నుండి డబ్బులు కట్టుకోకుండా డ్వాక్రా గ్రూపు గ్రామ నూతన అధ్యక్షురాలుని ఎన్నుకోకుండా పెన్ పహాడ్ మండల ఏపీఎం జాప్యం చేస్తూ గ్రామానికి వెళ్లకుండా డ్వాక్రా నూతన కమిటీ నీ ఎంపిక చెయ్యక పోవటం వల్లన డ్వాక్రా గ్రూపు సభ్యులు ఎవరికి డబ్బులు కట్టాలో తెలియక . ఇప్పటికీ మూడు నెలల నుండి ఇదే తంతు జరుగుతుంది ఒకేసారి డబ్బులు కట్టాలి అంటే రోజు వారి కూలి పనులు చేసుకొని నెల నెల కట్టేవాళ్ళము ఒకే సారి కట్టాలి అంటే మా వల్ల కాదు అని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు . ఇప్పటికి రెండు మూడు సార్లు మండల ఎపిఎమ్ నీ కలిసి గ్రామానికి నూతన డ్వాక్రా కమిటీని ఏర్పాటు చెయ్యాలని మొరపెట్టుకున్నా ఫలితం లేదని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు. ఈ రోజు డ్వాక్రా మహిళలు మండల కేంద్రంలో నీ ఆఫీస్ కు తాళం వేసి వెంటనే ధర్మాపురం గ్రామములో డ్వాక్రా గ్రూపు నూతన కమిటీ నీ ఎంపిక కోసం ఎపిఎం . వెంటనే స్పందించి మా యొక్క




గ్రామానికి వచ్చి రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా కమిటీని అందరి సమక్షంలో ఏర్పాటు చెయ్యాలని డ్వాక్రా మహిళలు ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు . మేము గత ఇరవై రోజుల క్రితం డిఆర్డిఎ . పిడి అప్పారావు కు సంబంధం ఏర్పాటు చెయ్యాలని వినతి పత్రం ఇచ్చిన ఈ నెల 14 వ తారీకు న వచ్చి నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినారు కానీ ఏపీఎం అజయ్ పిడి కూడా రానివ్వకుండా అధికారులను తప్పుదోవ పట్టిస్తూ నూతన కమిటీని ఎన్నుకోకుండా జాప్యం చేస్తూ డ్వాక్రా మహిళల మధ్య గ్రామములో గొడవలు సృష్టిస్తూ గొడవలకు కారణము అవుతున్నారు మండల ఏపీఎం అజయ్ కావున మండల జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఏపీఎం అజయ్ మీద చర్యలు తీసుకొని గ్రామంలో నూతన కమిటీని ఏర్పాటు చెయ్యాలని డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.


## విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన




**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)** బీ చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారము మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులకు సులభంగా పద్ధతిలో రాయడం,బొమ్మలు గీయడం అనర్గళంగా మాట్లాడడం లాంటి విశయాలపై పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ వెంకటయ్య పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గొగికార్ మాధవి ఉపాధ్యాయులు పోలీసులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కథనంతో “12 స్తంభాలకు విద్యుత్ వెలుగులు”

హర్షం వ్యక్తం చేస్తున్నా మాధవనగర్ కాలనీవాసులు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 25 (ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన మాధవ్ నగర్ కాలనీలో విధిలైట్లు రాక రాత్రివేళల్లో ప్రజలు తిప్పలు పడుతున్న తరుణంలో ఈ నెల 21న ఆదివారం ప్రజాజ్యోతి పత్రికలో 12 స్తంభాలకు వెలగని విద్యుత్తు లైట్లు అనే శీర్షిక ప్రచురించడం జరిగింది. ఈ కథనానికి అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి విద్యుత్ లైట్లు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ నగర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు అలాగే ప్రజాజ్యోతి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

## కక్కిరేణి శ్రీనివాస్ ను పరామర్శించిన ఇమ్మడి సోమనరసయ్య



**సూర్యాపేట టౌన్,జూన్ 25(ప్రజాజ్యోతి):** సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధానకార్యదర్శి ఇమ్మడి సోమనరసయ్య బుధవారం మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ను మంగళ వారం వారి తండ్రి కక్కిరేణి వెంకటేశ్వర్లు మరణించడం తో లర్పించారు.ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం నాయకులు మీలా వంశీ, దేవర శెట్టి సత్యనారాయణ, వంగవీటి రమేష్, వాస చంద్ర శేఖర్, కక్కిరేణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 25(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద బుధవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు నెలలుగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ, అల్పాహారం పంపిణీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగుంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఆఫీసర్ జూలకంటి నాగరాజు, ట్రెజరర్ మైలవరపు సతీష్, శ్రీరంగం రాము, దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, భవాని, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## భవాని మాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసుల పంపిణీ



మండల పరిధిలోని ధర్మాపురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవానడి మాత ఫౌండేషన్ చైర్మన్ గాయం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి ఈ యొక్క ఫౌండేషన్ నిర్మించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తాదూరి లింగయ్య గుండు లింగయ్య చేవ్వగాని అంజయ్య చింతకాయల నరేష్ కరుణాకర్ గుండు నరేష్ భార్గవా చారి సోలం అంజయ్య శ్రీశాంత్ పొడి శెట్టి ధనమూర్తి సందీప్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు

# ఎన్ఎస్పి భూముల సర్వేను పరిశీలించిన కలెక్టర్





**హాలియా, జూన్25(ప్రజా జ్యోతి)** అనుముల మండల పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఆక్రమిత ఎన్ ఎస్ పి భూముల సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. గ్రామంలోని సర్వేనెంబర్ 17,16,68,72,482 నుండి 492 వరకు ఆయా సర్వే నెంబర్లలో గల భూములను సర్వేయర్లతో సర్వే చేస్తున్నారు. ఇట్టి ఎన్ ఎస్ పి భూములపై గతంలో పలుమార్లు ఫిర్యాదులు అందడంతో జిల్లా అధికారులు సర్వే చేశారు. ఇదిలా ఉండగా నాగార్జునసాగర్ వర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే భూముల కోసం ఆక్రమిత ప్రభుత్వ భూముల పై ప్రత్యేక దృష్టి సారించారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయనుండడంతో భూముల కోసం రెవెన్యూ అధికారులు యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆమె వెంట సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ మండల తహసీల్దార్ రఘు మున్సిపల్ యం. రామదుర్గారెడ్డి, ఆర్ ఐ.నవీన్, పలువురు సర్వేయర్లు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించాలి

:డి వై ఎఫ్ ఐ



**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)** బీ రాజీవ్ యువ వికాస్ పథకాని వెంటనే ప్రారంభించి అర్హులకు ఇవ్వాలని కోరుతూ డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో చిట్యాల తహసీల్దార్ క్రిష్ణ నాయక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకు వస్తున్నాము అన్ని ప్రకటించారు జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించిది కాని ఇంతవరకు మళ్ళీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు. ప్రభుత్వం వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకానికి అధిక నిధులు కేటాయించి అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు పంది నరేష్, వడ్డగాని మహేష్, డి వై ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు మెట్టు వెంకటేష్, నాయకులు మెట్టు నరేష్, జక్కల సతీష్, దండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ పర్యావరణానికి పెను ప్రమాదం

**మునుగోడు: జూన్,25,( ప్రజా జ్యోతి)** న్యూస్. ప్లాస్టిక్ పర్యావరణ ,ప్రపంచానికి పెను ప్రమాదం ఉంటుందని మానవాళి కి పర్యావరణానికి హానికరం ఉందని మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్ పర్యావరణ అవగాహన సదస్సులో మాట్లాడుతూ మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సులో ఆయన ప్లాస్టిక్ అరికట్టందే పర్యావరణాన్ని కాపాడలేమని ప్రతి ఒక్కరు గుర్తించి ప్లాస్టిక్ ను అరికట్టాలని ఆయన విద్యార్థులకు సూచన చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణాన్నికాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు విద్యార్థులు యువకులు ప్రజలు పర్యావరణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు సకల చరాచరా జీవులకు జీవం పోసిన పర్యావరణం




మానవ తప్పిదలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడకుండా ప్రజల జీవరాశుల మొనగాడు కోసం ప్రకృతిని కాపాడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కుడుతాల రత్నయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి



**రామన్నపేట జూన్ 25 ( ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామ నివాసి ఎర్ర తిరుమలేష్ గౌడ్ తండ్రి మల్లయ్య వయసు 40 వృత్తిలో భాగంగా కల్లు తీయుటకు తాటి చెట్టు జరిగింది వెంటనే అక్కడ ఉన్న స్థానిక రైతులు రామన్నపేట ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టరు మరణించినాడని చెప్పడం జరిగినది తిరుమలేష్ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి బావండ్లపల్లి బాలరాజు అధ్యక్షులు ఎర్ర రవీందర్ సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం బోయపల్లి రామలింగయ్య బాలగోని మల్లయ్యగుండు లింగయ్య ఎర్ర కాటం గంగపురం వెంకటయ్య వీరమల్ల వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు

## ప్రభుత్వంపై మానవ హక్కుల కమిషన్‌కు

# మాజీ సర్పంచుల ఫిర్యాదు

పెండింగ్ బిల్లుల కోసం ఆత్మహత్యలకు పాల్పడుతున్న మాజీ సర్పంచులు
గ్రామాల అభివృద్ధి కోసమే అప్పులు చేశాం అంటున్న సర్పంచులు
ప్రభుత్వంపై సుమోటో కేసు నమోదు చేయాలని కోరిన మాజీ సర్పంచులు
పెండింగ్ బిల్లులు చెల్లించాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్
సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్




జూన్ 25, (ప్రజాజ్యోతి) : గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి ఆత్మహత్యలకు పాల్పడుతున్న సర్పంచుల సమస్య పై రాష్ట్ర ప్రభుత్వంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని సర్పంచ్ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ ను కోరారు. బుధవారం హైదరాబాదులోని మానవ హక్కుల కమిషన్ కు సర్పంచ్ల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున రాష్ట్ర ప్రభుత్వంపై మాట్లాడుతూ తెలంగాణలోని సర్పంచులంతా గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి అభివృద్ధి చేసిన సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం 18 నెలలు గడిచినా బిల్లులు చెల్లించకపోవడంతో ఇప్పటికే పలువురు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోతే మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి క్రింది స్థాయి అధికారి వరకు అన్ని స్థాయిల అధికారులకు సర్పంచులు వినతి పత్రాలు ఇచ్చి బిల్లులు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరిగే సమయంలోను తాము ఆందోళన కార్యక్రమాలు నిరసనలు తెలిపినట్లు తెలిపారు. పలు రకాలుగా తాము ప్రభుత్వం దృష్టికి బిల్లులు చెల్లించాలని కోరుతూ వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు బిల్లులు చెల్లించాకే ఎన్నికల నిర్వహించాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సర్పంచుల ఆత్మహత్యల సమస్యను మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వంపై కేసు నమోదు చేసి తమకు బిల్లులు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని యాదయ్య గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి సర్పంచులు బీరప్ప, గంగాధర్, కుమార్, నవీన్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్ తో అధిక దిగుబడులు



శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ మహేంద్ర కుమార్



**గరిడేపల్లి,జూన్ 25,(ప్రజా జ్యోతి):** వరి సాగులో డ్రమ్ సీడర్ తో పాటు వెదజల్లే పద్ధతులను పాటించినట్లయితే రైతాంగం అధిక దిగుబడులను సాధించవచ్చు అని భారతీయ వరి పరిశోధనా స్థానం పంటల ఉత్పత్తి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ మహేంద్ర కుమార్ పేర్కొన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం రాజేంద్రనగర్ లోని ఐ సి ఏ ఆర్ భారతీయ వరి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఎస్ ఆర్ ఫండ్ సహకారంతో వరి సాగులో నేరుగా విప్పే పద్ధతిపై రైతులకు శిక్షణ కల్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రైతుల నిర్దేశించి మాట్లాడుతూ వరి సాగులో డ్రమ్ సీడర్, వెదజల్లే పద్ధతి ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అన్నారు. వీటితోపాటు వరి పంటను కలుపు మందును డ్రోన్ ద్వారా పిచికారి చేసే విధానంపై శిక్షణ అందించారు.ప్రతి సీజన్లో వరి పంటలో రైతులకు ఎదురయ్యే చీడపీడల సమస్యలపై,నీటి యాజమాన్య పద్ధతులపై, కలుపు యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు.రైతాంగం వరి పంటలో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనేక ప్రయోజనాలను పొందే అవకాశం ఉంటుందన్నారు. పంటలు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం శాస్త్రవేత్తల ద్వారా సలహాలు పొందాలని వాటిని పాటించడం ద్వారా వరి పంటలో మంచి ఫలితాలను పొందవచ్చు అన్నారు. అనంతరం కె వి కె గడ్డిపల్లి శాస్త్రవేత్త డి నరేష్ రైతులకు విత్తనాల ఎంపికను చేసుకుని విషయంపై అవగాహన కల్పించారు.దీంతోపాటు అధిక దిగుబడి నిచ్చే వరి వంగడాలపై ఆయన రైతులకు వివరించారు.భారతీయ వరి పరిశోధన స్థానం,మృత్తిక శాస్త్రవేత్త డాక్టర్ బజేంద్ర రాపిడి మినీ సాయిల్ టెస్టింగ్ కిట్టు ద్వారా భూసార పరీక్షలు ఏ విధంగా చేయాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించారు.ఈ కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు ఏ.కిరణ్,సిహెచ్. నరేష్,ఆదర్శ,సుగంధి, భారతీయ వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సాయిప్రసాద్,డాక్టర్ కె సురేఖ, డాక్టర్ కవి రాజు,రైతులు అరవింద్,అంజయ్య,సైదులు, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ కు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**తుంగతుర్తి, జూన్ 25,(ప్రజా జ్యోతి):** ఫ్యాన్ కురేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి గ్రామానికి చెందిన సుకుమార్ కుమార్ రాజు(28) బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసి మూడు నెలల క్రితం ఉద్యోగం మానేసి హైదరాబాదులో ఉద్యోగాన్వేషన్ లో ఉండి గత ఐదు రోజుల క్రితం సొంత గ్రామంలో శివాలయంలో పండుగ సందర్భంగా బొల్లంపల్లి కి వచ్చాడు. ఎస్ బి ఎఫ్ సి ఫైనాన్స్ ఫైన్ మరియు పేటీఎం అను ప్రైవేటు మనీ లోన్ యాప్ లో అధిక మొత్తంలో డబ్బులు లోన్ తీసుకొని ప్రతినెలా వడ్డీ చెల్లిస్తున్నాడు. గత కొన్ని నెలలుగా ఉద్యోగం లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది ఏర్పడింది.. దీంతో తీసుకున్న లోన్ చెల్లించలేక మానసిక వేదకులోనై ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తండ్రి సత్యయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకోటి తెలిపారు.

## రైతు ఆగ్రోస్ సేవ కమిటీ కోశాధికారిగా మూడ్ నాగేష్ ఎన్నిక



**మోతె జూన్ 25 ( ప్రజా జ్యోతి ):** సూర్యాపేట జిల్లా మోతె మండలానికి చెందిన మూడ్ నాగేష్ ఆగ్రోస్ జిల్లా కోశాధికారిగా ఎన్నికయ్యారు. .ఇటీవల నిర్వహించిన యూనియన్ సమావేశంలో రైతు ఆగ్రోస్ సేవ జిల్లా కమిటీని ఎన్నుకోగా ఆ కమిటీలో భాగంగానే మూడ్ నాగేష్ సేవా , నిస్వార్థంగా వ్యవసాయ రంగానికి చేస్తున్న కృషిని గుర్తించిన సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు..

## క్రైస్తవులపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు



**మునుగోడు: జూన్,25, (ప్రజా జ్యోతి )న్యూస్...** క్రైస్తవులపై నిరాధారమైన ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సంద బాలస్వామి, ఉపాధ్యక్షులు మార్నేని ప్రభాకర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తేదీ 25-06-2025 రోజున ఒక తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం నిరాధారమైనదని పేర్కొన్నారు.నల్లగొండ బిషప్ దమన్ కుమార్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు అవాస్తవమని కొందరు ఆయనపై బురద చల్లుతున్నారని ఆరోపించారు.క్రైస్తవ మతస్థుల మీద లేని పోనీ ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని త్వరలోనే వారికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. క్రైస్తవులకు ఎల్లప్పుడూ ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి





-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి.

**హుజూర్ నగర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)**:మార్కెట్లలో దొరికే నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరుతూ బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారి రవి కి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలోని నేరేడుచర్ల,గరిడేపల్లి మండలాలలో నకిలీ విత్తనాల వ్యవహారం వెలుగు చూసిందనారు. రైతులు నార్లు రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని డివిజన్ వ్యాప్తంగా విత్తనాలు అమ్ముతున్న దుకాణదారులను సమావేశపరిచి నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకో అనే విధంగా చూడాలన్నారు. లైసెన్స్ ఉన్న కేంద్రాల్లో మాత్రమే విత్తనాల అమ్మాలని, ప్రైవేటు గోదాంలో చాటుమాటుగా విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు ప్రభుత్వం అందిస్తానన్న 500 బోనస్ ను అందించాలన్నారు. కార్యక్రమంలో కౌలు దార్ల రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, నాయకులు,వట్టేపు సైదులు,పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, పాశం వెంకటనారాయణ, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల వెంకయ్య, రేపాకుల వీరస్వామి, పంగా వెంకటి, చింతకాయల మల్లయ్య, ఇందిరా నరసయ్య, పశ్య సత్యనారాయణ రెడ్డి,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెముడాల గణేష్ కు ఘన నివాళులు.



**చిట్యాల జూన్ 25 (ప్రజా జ్యోతి)**: చిట్యాల మున్సిపాలిటీలోని 12వ వార్డుకు చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రెముడాల లింగస్వామి కుమారుడు గణేష్(20) రైలు కింద పడి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. చిట్యాల పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని రైలు పట్టాలపై మంగళవారం రాత్రి రైలు ఢీకొనటంతో గణేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. కాగా రైల్వే పోలీసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వటంతో మృతి చెందిన యువకుడు గణేష్ బుధవారం ఉదయం కుటుంబసభ్యులు గుర్తించారు. మృతదేహానికి నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టార్టం చేసి కుటుంబసభ్యులకు అప్పగించారు. చిట్యాలలో గణేష్ మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైదా రవీందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణలు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సీజ్ చేసిన విద్యాశాఖ అధికారులు





**చండూరు జూన్ 25(ప్రజా జ్యోతి)** చండూరు మున్సిపాలిటీలోని లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ సి బి ఎస్ ఈ స్కూల్ పేరుతో గత సంవత్సరం నుండి విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న సందర్భంగా అధికారులు బుధవారం రోజు పాఠశాలను సందర్శించి, రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ అనుమతులు లేవని తేలిన పిదప పాఠశాలను మూసివేయనైనది. ఈ సందర్భంగా సీఎంవో కె. రవీందర్, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు మీ పిల్లలను ఇలాంటి పాఠశాలలో చదివించడం వలన భవిష్యత్తులో మీ పిల్లలకు స్టడీ కండక్ట్ సర్టిఫికెట్ గాని, టీసీలు గానీ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతాయని పేర్కొనడం జరిగింది. కాబట్టి అట్టి పాఠశాలలో అడ్మిషన్స్ పొందవద్దని వారు తెలియజేశా. లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ను సందర్శించి మూసివేయనైనది. మళ్లీ ప్రభుత్వ అనుమతి లేకుండా లిటిల్ ఫ్లవర్ ఇంటర్నేషనల్ స్కూల్ ని నడిపినట్లయితే చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఇంటి తాళాలు పగలగొట్టి 47 వేల అపహరణ

**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)**:బీ చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో బుధవారం నాడు దొంగతనానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పామనగుళ్ళ సత్తయ్య తన భార్యతో కలిసి నివసిస్తున్నారు. ఈ నెల 23న అదే ఊర్లో ఉండే తన కూతురు ఇంటికి భార్యతో కలిసి వెళ్లారు బుధవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చే చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంట్లోని బీరువాలో భద్రపరిచిన రైతు భరోసా డబ్బులు 47 వేల రూపాయలు దొంగలు అపహరించుకొని పోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటయ్య తెలిపారు.

## పదవ తరగతి మెమో పోయినది

**గరిడేపల్లి,జూన్ 25(ప్రజా జ్యోతి)**: జిరాక్స్ తీయించడానికి వెళు ఒండగా పదవ తరగతి మెమో జారి పోయిన సంఘటన గతవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో జరిగింది. బాధితురాలు చామకూరి శివాని తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15వ తారీఖున పదవ తరగతి మెమో జిరాక్స్ తీపించడానికి మా నాన్న బైక్ కవర్ లో పెట్టి అబ్బిరెడ్డి నుంచి గరిడేపల్లి వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి. కాగా తాను ఏపీఎస్ డబ్ల్యూఆర్ఈ బాలికల పాఠశాలలో 2013-14 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని, హాల్ టికెట్: 14261127399 అని తెలిపింది. దొరికిన వారు ఫోన్. 99668 10821 సంప్రదించగలరు.

## రెండో జూనియర్ సివిల్ జడ్జి గా వి.అరుణ్ తేజ్



**మిర్యాలగూడ, జూన్25, (ప్రజాజ్యోతి)**: మిర్యాలగూడ పట్టణంలోని రెండో జూనియర్ సివిల్ జడ్జిగా వి. అరుణ్ తేజ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఏ.భూపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఆయనకు స్వాగతం పలికి బొకేఅందించారు. కోర్టులో కేసులనున్యా యవాదులు, సిబ్బంది సమన్వయంతో సత్వర పరిష్కారం చేసేం దుకు, సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తానని ఆయనఅన్నారు. కార్యక్రమంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి పవన్ కుమార్ లు ఉన్నారు.

## పేకాట రాయుడు లను ఆట కట్టించిన

మునుగోడు ఎస్సై ఇరుగు రవి



**మునుగోడు: జూన్, 25,( ప్రజా జ్యోతి) న్యూస్** మునుగోడు మండలం పరిధిలోని ఇప్పర్తి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు పేకటాడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు మునుగోడు ఎస్సై మరియు వారి సిబ్బంది వెళ్లి నలుగురు వ్యక్తులను పట్టుకొని విచారణ చేయగా వారి వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, రెండు బైకులు, నగదు రూ 1460/- రూపాయలు స్వాధీన పరచుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. అన్నారు

## సమయపాలన పాటించని.. పంచాయతీ కార్యదర్శిలు

- హాజరు నమోదు పక్రియ ప్రక్కదోవ పట్టిస్తున్న కార్యదర్శులు
- సంతకాల కోసం వేచి చూస్తున్న ప్రజలు

**చౌటుప్పల్ జూన్ 25 ( ప్రజా జ్యోతి )** ప్రజలకు సేవలు అందించాల్సిన పంచాయితీ కార్యదర్శి సకాలంలో విధులు నిర్వహించకపోవడం తో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు విధులకు వస్తారో తెలియని పరిస్థితి గ్రామంలో నెలకొంది.ఇష్టం వచ్చిన సమయానికి గ్రామ పంచాయతీ రావడం, ఇష్టం వచ్చిన సమయానికి ఇంటికి వెళ్లడం. కనీసం 2 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండకుండా నిబంధనలు సైతం పాటించకుండా ప్రతి నెల నెల వేళల్లో జీతాలు పొందుతూ,ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు

**హాజరు నమోదు ప్రక్కదోవ పట్టిస్తున్న కార్యదర్శులు**

పనుల నిమిత్తం పంచాయతీ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేసి పారిశుద్ధ్య నిర్వహణ కార్యదర్శి హాజరు నమోదు యాప్ ను ( ముఖ హాజరు యాప్ ) రూపొందించింది. ఈ క్రమంలోని రాష్ట్ర ప్రభుత్వము పలు పంచాయతీ కార్యాలయాలలో, విధానం అమలు చేస్తుంది. ఇందులో భాగంగానే ప్రభుత్వము మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఈ యాప్ లో లాగిన్ తర్వాత పంచాయతీ కార్యదర్శి ఫేసును అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది పంచాయతీ కార్యదర్శులు తెలివిగా ముందుగా కారోబార్ల ( మల్టీపర్పస్ ఉద్యోగుల ) ఫేసులను పంచాయతీ కార్యదర్శులు గా అప్లోడ్ చేసి కార్యాలయాలకు రాకుండా హాజరు నమోదు చేస్తు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులను ప్రక్రియను పక్కదోవ పట్టిస్తున్నారు.

**సంతకాల కోసం వేచి చూస్తున్న ప్రజలు**

పంచాయతీ కార్యదర్శులు సంతాకాల కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి గ్రామస్తులకు ఏర్పడింది. తరచూ విధులకు డుమ్మా కొట్టడంతో పంచాయితీ కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. వీటంతటికి కారణం మండల అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడమే కారణం అంటూ ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని పంచాయతీ కార్యదర్శులపై తగు చర్యలు తీసుకోవాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.ఖ

## మూడు బాధ్యతలు ఒక్కరికేనా

కాసాల వెంకట్ రెడ్డి



**చండూరు జూన్ 25 (ప్రజా జ్యోతి)** గట్టుప్పల ఎంపీడీవో గాను , ఎంపీ ఓ గాను అదేవిధంగా చండూరు ఎంపీఓగాను మూడు బాధ్యతలు ఒకరే నిర్వహించడం ఏంటని, ఈ విధంగా ప్రజలకు ఏ మేరకు సేవలు అందుతాయని సమాచార హక్కు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చండూరు మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించే మాధవరెడ్డి గత కొంతకాలంగా గట్టుప్పల మండల ఎంపీడీవో గాను అదేవిధంగా ఎంపీఓ గాను ఇన్చార్జి బాధ్యతలు చూస్తున్నారని దీంతో రెండు మండలాల ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదన్నారు. ప్రజల సౌలభ్యం కొరకై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా కాసాల పేర్కొన్నారు.

## వెంటనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలి

**సికింద్రాబాద్ :** బీసీల కోటా నిర్ణయించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడం పై ప్రభుత్వం సమాధానం చెప్పాలని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. రాజకీయాలకు ఆస్కారం లేకుండా మీనమేషాలు లెక్కపెట్టకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే స్థానిక సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ లలో పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఓల్డ్ బోయిన్ పల్లి పరిధిలోని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీతో పాటు ఇతర కాలనీలలో ఎంపీ ఈటల రాజేందర్ పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని అనేక ప్రాంతాలలో గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు హైడ్రా నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. హైడ్రా చేస్తున్న పనులు కొన్ని హర్షణీయమైనప్పటికీ పేదలకు హాని చేయకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ నాయకులు తిరుపతి యాదవ్, సంతోష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత ను పాటించాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రస్తుతం వర్షాకాలం దృష్టి లో ఉంచుకొని పాఠశాల ఆవరణలో పరిశుభ్రత ను పాటించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ విద్యా శాఖ అధికారులు సూచించారు. బుధవారం జిల్లా లోని కొడిమ్యాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రంగా ఉంచాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని, గ్యాస్ పొయ్యి మీదనే చేయాలని వంట సరుకులను ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు ఆదేశాలు జారీ చేశారు . పాఠశాలలోని తొమ్మిదవ తరగతిలోని హిందీ సబ్జెక్టును బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో కూర్చొని పరిశీలన చేశారు.అదేవిధంగా కిచెన్ గార్డెన్ లో కూరగాయల మొక్కలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు.ఆనంతరం మండలం కేంద్రంలోని అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల పనులనుపరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా బేస్మెంట్ లెవెల్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఈవో రామ్, ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో కిరణ్ కుమార్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధితునికి సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**కోరుట్ల :** పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారంజిల్లా ఎస్పీ కోరుట్ల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి,రికార్డ్ లను, పరిసరాలను తనిఖీ చేశారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు ,ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్వోపీ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5 ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని,5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.

## రెముడాల గణేష్ కు పలువురు నివాళులు



**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలో మాజీ 12వ వార్డు కౌన్సిలర్ రెమిడాల లింగస్వామి కుమారుడు రేముడాల గణేష్ రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన బుధవారం నాడు చిట్యాల పట్టణంలో చోటుచేసుకుంది. తండ్రి చెడు స్నేహం చేయొద్దని మందలించడంతో మనస్థాపానికి గురై రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆయన పార్థివ పూలమాలలు వేసి నివాళులర్పించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దైద రవీందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మీనరసింహ, కాటం వెంకన్న, జీట్ట నగేష్, చిన్న మల్లయ్యా, మారగోని ఆంజనేయులు, ఎద్దులపూరీ కృష్ణ, కూరెళ్ళ లింగస్వామి, మెండే సైదులు,ఎస్కే ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాలో వైద్య సేవలపై సమీక్ష

**పల్లె దవాఖానాను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి**



**చింతలపాలెం, జూన్ 25 (ప్రజా జ్యోతి) :** చింతలపాలెం మండల కేంద్రంలోని పల్లె దవాఖానాను బుధవారం డిప్యూటీ డిఎంహెచ్వో జయ మనోహరి సందర్శించారు.ఈ సందర్భంగా దవాఖానాలో సిబ్బంది హాజరు, డాక్టర్ల ఖాళీలు, వైద్య సదుపాయాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు.అలాగే, ప్రతి బుధవారం జరిగే వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి టీకాల నిల్వలు, పంపిణీ విధానం, ప్రజల స్పందనపై ఆరా తీశారు. తరువాత ఆమె మాట్లాడుతూ, ప్రతి పల్లె దవాఖానాలో మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డాక్టర్ల ఖాళీల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు